# ఆంతర్యం



"ఉప్మా—టీ"

ఆర్డర్ పుచ్చుకొని లోపలికి వెళ్లాడు రామనాథం—ముందు ఒక ప్లేటులోకి "ఉప్మా" తీసుకున్నాడు—"టీ"యిప్పుడే తీసుకెళ్లడమా, లేదా?" అని ఆలోచించాడు. రెండువస్తువులూ ఒకేమాటు తీసికెడితే, "టీ" చల్లారిపోతుంది. ఉప్మా తినేలోపుగా టీ తీసికెళ్లవచ్చు—ఇప్పుడప్పుడే "టీ" తీసికెళ్లడం దేనికని అనుకున్నాడు చివరకి—ఎందుకో ఈమధ్య కస్టమర్సు అంటే ఒకవిధమైన ఆత్మీయత ఏర్పడుతున్నది రామనాథానికి—లోగడ యిల్లాంటి ఆత్మీయత ఏమాత్రం వుండేదికాదు. ఏ ఆలోచన లేకుండా, మెకానికల్‌గా తనపని తాను చేసుకొని వెళ్లేవాడు. ఎందుకో ఈమధ్య ఈమార్పు తనలో కలుగుతున్నది.

ఉప్మా తీసుకొని హాలులోకి వచ్చాడు రామనాథం—ఆర్డర్ యిచ్చిన వ్యక్తి ముందు, ఉప్మా వుంచాడు.

"నీ పేరు"

రామనాథం తనుపేరు చెప్పాడు.

"చూడురామనాథం—నీవు నాకు ఒక చిన్న సహాయం చేసిపెట్టాలి."

"చెప్పండి"

"నాకు ఒక వంటబ్రాహ్మడు కావాలి-ఎవరైనావుంటే నాకు కుదిర్చిపెట్టాలి"

"నెలపేరట మాట్లాడమంటారా? లేక ఏఒక్కరోజుకో కావాలంటారా?"

"ఏ ఒక్కరోజుకో అయితే నా తంటాలు నేనుపడేవాడిని — నీకు శ్రమ యిచ్చేవాడినికాను"

భాస్కరభట్ల కృష్ణారావు

"వంట ఎంత మందికి చేయాల్సి వుంటుంది ?"

"మా యింట్లో ఎంతోమందిలేరు. నేనూ, నాభార్య, యిద్దరుపిల్లలు"

"జీతం ఎంత యిస్తారు?"

"మనిషి నెమ్మదైనవాడు అవుతే, న్యాయంగా నీవు ఎంత యివ్వమంటే అంత యిస్తాను—కాగా వుండడానికి, అతనికి మా యింట్లో ఒక గది కూడా యిస్తాను."

"భోజనం పెట్టి యాభై రూపాయలు యివ్వగలుగుతారా?"

"నీలాంటి నమ్మకస్థుడైన మనిషి అయితే తప్పకుండా యిస్తాను"

"పోనీ నేనేవస్తే ?"

"అంతకన్నా, ఇంక నాకు కావల్సిం దేమిటి?"

"అయితే, ఏ సంగతి రేపు చెబు తాను"

"రేపు సరిగ్గా, ఈ వేళకి హోటల్‌కి వస్తాను."

"సరే"

ఇంతలోకే హోటల్‌కి మరి కొందరు కస్టమర్సు వచ్చారు. రామనాథా నికి అప్పగింపబడిన టేబుళ్ళ దగ్గర వచ్చికూర్చున్నారు. ఆ హాలులో సగం టేబుళ్ళు తనవీ, సగం టేబుళ్ళు రఘు వీనూ—రఘు అర్భకుడు—ఏ పని పట్టు మని పది నిమిషాలు చేయలేడు—ఆ చేసే పనికూడా సవ్యంగా వుండదు. దుడుకు పాలు ఎక్కువ—తను అడ్డుపడకపోతే, ఏనాడో అతని ఉద్యోగం వూడి పోయేది—అతనంటే యజమానికి ఏ మాత్రం యిష్టంలేదు—తనమీది గౌరవం కొద్దీ యజమాని, అతన్ని అట్టేపెట్టు కున్నాడు—లెఖ్ఖకి సగం టేబుళ్ళు మాత్రమే తనవి అయినా, మిగతా టేబుళ్ళ పనికూడా తనే చూడాల్సి వస్తున్నది.

రామనాథం కొత్తగా వచ్చిన కస్ట మర్సు దగ్గర ఆర్డర్లు పుచ్చుకున్నాడు— లోపలికివెడుతో, హాలంతా, ఒకమాటు కలయజూచాడు—ఎక్కడా రఘు కనపడ లేదు— ఏ సిగరేటు కాల్చుకోవడానికో వెలుపలికి వెళ్ళి వుంటాడనుకున్నాడు.

వస్తువులతో నిండిన పెద్దట్రేతో తిరిగి రామనాథం హాలులోకి వచ్చేసరికల్లా, మరికొందరు కస్టమర్సు ఖాళీగావున్న టేబుళ్లదగ్గర వచ్చికూర్చున్నారు. కాని రఘు ఆచోకీ ఎక్కడాలేదు.

అంతకుపూర్వం, తనుమాట్లాడిన వ్యక్తిముందు టీ కప్పు, బిల్లూ వుంచాడు రామనాథం — అతను చిరునవ్వుతో టీకప్పు తనముందుకు లాక్కున్నాడు.

రామనాథానికి ఎందరితోనో ముఖ పరిచయంవుంది. ఎందరో తననిచూసి చిరునవ్వు నవ్వుతారు—కాని తనకి ఏఒక్కరిపేరూ తెలియదు. ఎవరు ఎక్కడ

పనిచేస్తున్నారో అంతకన్నా తెలియదు. హోటల్ ఒక తాత్కాలికమైన విడిది లాగా తనకు కనపడుతుంది. ఎందరో వస్తారు—పదిపదిహేను నిమిషాలు వచ్చి కూర్చుంటారు. తమకి కావల్సిన వస్తువులు తెప్పించుకుంటారు. తింటారు—ఆ తరువాత వెళ్ళిపోతారు. కాని ఆ వున్న కాస్తసేపూ, తనకు వాళ్ళంతా ఆత్మీయులుగా కనపడతారు—అక్కడినించి కదిలి వెళ్ళడంతోనే వాళ్ళు తనకు పరులై పోతారు.

రామనాథం ఎవరికికావల్సినవస్తువులు వాళ్ళముందు వుంచాడు. కొత్త టేబుళ్ళవేపు కదిలి వెళ్ళాడు—ఆర్డర్లు పుచ్చుకోవడం, కావల్సిన వస్తువులు తెచ్చిపెట్టడం, బిల్లులు అందివ్వడం, ఈవరుసలోపడ్డాడు మరికొన్ని నిమిషాల వరకు—

ఈ వరుస తనని ఇరువై సంవత్సరాలక్రింద పట్టుకుంది. ఇప్పుడు తనకి నలభై సంవత్సరాలు దాటాయి. తన యౌవనపుపొంగు అంతా ఈ వరుసకి ఆహుతి అయింది—హోటళ్ళు మారాయి—కాని క్రమం ఏమాత్రం మారలేదు-ఆర్డర్లు పుచ్చుకోవడం, కావల్సిన వస్తువులు తెచ్చిపెట్టడం, బిల్లులు అందివ్వడం.........

పోనీ క్రమంతప్పిస్తే?... హోటల్లో రామనాథం శరీరం తన



"ఏవిటో ఆలోచన........?

"ఏముంది - యీ పిల్లలూ, యీ సంసారం, గొఱ్ఱెతోక జీతం - అదేదో కుటుంబ నియంత్రణం అంటూ చెబుతున్నారు, దాన్ని గురించే ఆలోచిస్తుంట."

"చాల్లెండి, ఆలోచించడం దేనికి - మా అమ్మమ్మకి పదహారుగురు ఆడ, రెండు మగ; మా అమ్మకి నేను పదహారోదాన్ని, నా తర్వాత నలుగురు ఆడ, ఒక మగ...."

ధోరణిని తాను పనిచేస్తున్నది—మెదడు తనధోరణిలో తాను ఆలోచిస్తున్నది—దేని అలవాటు దానిది—

సవతితల్లి పోరుపడలేక, తను ఒక పల్లెటూరునించి హైద్రాబాదుకు పారిపోయివచ్చాడు. తల్లి ఏనాడో పోయింది. తండ్రి తిరిగి వివాహం చేసుకుని, తనని అలక్ష్యం చేశాడు. సవతితల్లి, తనని దిక్కులేనివాణ్ణిగా చూచి పీడించింది.

ఎటూతోచక తను హైద్రాబాద్‌కి పరుగెత్తుకొచ్చాడు. అప్పటికి తనకి ఏదో కాస్త తెలుగువచ్చు—నగరంలో ఆ విద్య దేనికి పనికిరాలేదు. హోటల్ ఉద్యోగం శరణ్యమైంది. ఆ తరువాత సవతితల్లీ పోయింది-తండ్రీ పోయాడు—తనికి'నా' అనేవాళ్ళు ఎవరూ లేకుండా అయినారు-

హోటళ్ళు. యజమానులు, కష్టమర్పు......చివరికి యివే తనలోకమైనాయి.....యౌవనపు పొంగులో యజమానులని ఎదిరించాడు—హోటళ్ళు మార్చాడు—దుష్టసావాసం పట్టి అల్లరిచిల్లరగా తిరిగాడు—వళ్ళు గుల్లచేసుకున్నాడు—మందులు మింగాడు. తనకి ముప్ఫై అయిదు సంవత్సరాలు వచ్చేసరికీ, వీటన్నిటి మీదా విరక్త కలిగింది. అల్లరిచిల్లర వేషాలు వదులుకున్నాడు—ఇది తనకు జీవితం నేర్పిన పాఠం—ఇందులో తన ప్రయోజకత్వం గానీ, తెలివి తేటలుగానీ ఏమీలేవు—వళ్ళు దాచుకోకుండా కష్టపడడం. ఇదీ నేటికి తనకు మిగిలింది. దీనివల్ల తనకు హోటల్ యజమానుల దగ్గర, తోడి సర్వర్లదగ్గర గౌరవం ఏర్పడింది—బ్యాంకులో వెయ్యి రూపాయిలవరకు ధనం కూడింది—కాని ఈ ధనంవల్లగానీ, గౌరవంవల్లగానీ తనకు జీవితంలో ఏమి ఒరుగుతున్నదని.

ఎందుకో ఈ మధ్య ఎన్నడూ లేనిది శరీరం కూడ అలసిపోతున్నది. పని చేస్తుంటే ఎగశ్వాసవస్తున్నది. ఆయాసం ఎక్కువవుతున్నది. వీటినన్నిటినీ లక్ష్యం చేయకుండా, తను యింకా కష్టపడి పని చేస్తున్నాడు. కాగా రఘు పనికూడా తన నెత్తిమీద వేసుకుంటున్నాడు—అయినా, రఘుతో తనకి ఈ అనుబంధం ఏమిటి? ఏమో? తనకి మల్లే, అతనకీ "నా" అనే వాళ్ళు ఎవ్వరూ లేరనా ? యౌవనంలో తను చేసిన పొరపాట్లే. యిప్పుడు అతను చేస్తున్నాడనా ? చేస్తే చేయ్యనీ—అతన్ని చక్కదిద్దడానికి తనెందుకు పూనుకోవాలి ? ఉద్యోగం పూడకుండా అతన్ని తనెందుకు కాపాడాలి ? యజమాని దగ్గర అతని విషయంలో తనెందుకు పూచీపడాలి ?

ఇంతకీ రఘు ఏడీ ? రామనాధం, రఘుకోసం, ముమ్మరంగా పనివున్న సమయంలో, ఫ్యామిలీరూమ్సుకేసి వెళ్లి చూచాడు. తను అనుకున్నట్లుగానే, ఫ్యామిలీ రూములదగ్గర రఘు తారట్లాడుతున్నాడు. ఎందుకో అతన్నిచూసి, రామనాథానికి జాలివేసింది. అతన్ని పిల్చుకొని వత్తామనుకున్నవాడల్లా, పిలవకుండా తిరిగి వచ్చేశాడు....ఆ సమయంలో యజమాని హోటల్‌లో లేకపోవడం మంచిదైంది — లేకపోతే ఏదైనా ప్రమాదం సంభవించివుండేది—యజమాని ఎప్పుడువచ్చేదీ ఒక కంట కనిపెట్టుకొనివుండి అతను రావడంతోనే హెచ్చరిక చేయాలి రఘుకి......

ఉప్మా ఆర్డర్ యిచ్చినవ్యక్తి "టీ" తాగి ఎప్పుడో వెళ్ళిపోయాడు—మరి కొందరు కష్టమర్సు కూడా వెళ్ళిపోయారు. కొత్తవాళ్ళు వస్తున్నారు హోటల్‌లోకి అడపాదడపా—రామనాథం తిరిగి ఆర్డర్లు పుచ్చుకోవడం, వస్తువులు తెచ్చిపెట్టడంలో నిమగ్నమైనాడు....పోనీ వంటకి తాను కుదిరిపోతే? బాగానేవుంటుంది—ఈ హోటల్ లంపటంలోంచి తాను బయటపడవచ్చు— కాగా శరీరంకూడా అలసిపోతున్నది—తాను హోటల్ పనికి తట్టుకోలేకపోతున్నాడు. ముసలితనం మబ్బులు తనని అప్పుడే కమ్ముకుంటున్నాయి. విధీవిరామంలేకుండా, తను ఎన్నిరోజులు పనిచేయగలడని? మహా చేస్తే ఇంకొక అయిదు సంవత్సరాలు—ఈ అయిదు సంవత్సరాలల్లో తానేమి బావుకుంటాడని? కొంత డబ్బు బ్యాంకులో కూడుతుంది—కాని వున్న డబ్బే తాను ఖర్చుచేయలేక పోతున్నాడు. ఇంకా ఈ అయిదు సంవత్సరాల్లో వచ్చేడబ్బుకూడా తాను ఏమిచేసుకుంటాడని? తనకు ముందలా అఖరలేదు. తాగుడు అంతకన్నా అఖరలేదు. ఇవన్నీ ఒకకాలంలో రుచిచూచి వదిలిపెట్టినవే—ఎందుకో యిప్పట్లో తన మనస్సు అటువేపు వెళ్ళడంలేదు. ముందుకూడా వెడుతుందనే నమ్మకం



"ముష్టి పడేస్తే పడేసేరుకానీ అలా కసరకండి బాబూ, పెద్ద మీకూ నాకు తేడా ఏటి? మీరు రెండో లక్షకోసం తంటాలు పడుతున్నారు. నేను ఇంకా మొదటిదానికే తంటాలు పడ్తున్నాను."

లేదు—ఏమీతోచనప్పుడు ఎప్పుడైనా తాను గోల్డుఫ్లేక్ సిగరేటు కాలుస్తాడు—ప్రస్తుతానికి మిగిలిందల్లా ఇదొక్క దుర్వ్యసనమే— దీనికికూడా అట్టే డబ్బు వ్యయం కావడంలేదు. నెలపేరిట ఏ పదో పన్నెండో అవుతున్నాయి. అదీ రఘు హోటలులో చేరినప్పటినించే—తను కొనుక్కున్నప్పుడల్లా, అతనికి ఒక గోల్డుఫ్లేక్ సిగరేటుకొని యిస్తున్నాడు—ఆ సిగరేటు కంటబడినప్పుడల్లా, రఘు మొహం, మల్లెపువ్వులా స్వచ్ఛంగా వికసిస్తుంది. ఆఅమాయకత్వాన్ని చూడడానికే తను రఘుకి ఆసిగరేటు

కొని యివ్వడం జరుగుతున్నది.... ప్రస్తుతం తనకి హోటల్‌లో అన్నంపెట్టి అరవై రూపాయిలు నెలకిస్తున్నారు. చాకలీ, మంగలి ఖర్చుకూడా హోటల్ వాళ్ళదే-తక్కిన సర్వర్లవిషయంలో చాకలి మంగలి ఖర్చులు జీతంలో తెగ కోసుకుంటున్నారు. తనమీది గౌరవం కొద్దీ తనవిషయంలో అల్లా చేయడం లేదు. పైగా యజమాని, తనని, తన యింటివాడిగా చూసుకుంటున్నాడు. దీనివల్ల తనకి, తోడి సర్వర్లలోకూడా గౌరవం హెచ్చింది....జీవితంలో గౌరవం ఒక్కటే ప్రధానమైన విషయం కాదు. ఆప్యాయతా, విశ్వాసం చాలా ప్రధానమైనవి – ఈ ఆప్యాయతా, విశ్వాసం, తనకి యజమానినుండి లభిస్తూనే వున్నాయి-కాని ఎందుకో జీవితంలో సంతృప్తి కనపడడంలేదు- మితంగా పనిచేసి ఏదో నీడపట్టున పడి ఉండాలనీ, పిల్లలతో అమాయికంగా కేరింతలు కొడుతో కాలక్షేపం చేయాలని మనస్సు కోరుకుంటున్నది. ఉప్మా ఆర్డర్‌చేసిన పెద్దమనిషియింట్లో వంటకి కుదిరిపోతే, హాయిగా, ఆయనపిల్లలతో ఆడుకోవచ్చు-వాళ్ళ గంతులుచూస్తో సుఖంగా జీవితం గడపవచ్చు-యాభై రూపాయీలు యిస్తానన్నాడు ఆ పెద్ద మనిషి – జీతం పది రూపాయీలు తగ్గి పోతుంది – ఇరవై రూపాయీలు తగ్గించినా తనకు ఏ అభ్యంతరం వుండదు- డబ్బువిలువ ఎందుకో తగ్గింది తన దృష్టిలో – ఎందుకో అది అప్రయోజన కారి అయింది తనకి. ఈ యేడులో- హోటల్‌ఉద్యోగం చాలించుకొని, వంటకి కుదరడం పైననే మనస్సు మొగ్గింది రామనాథానికి ...ఇంతలోకే ఎవరో యిద్దరు పిల్లలు రామనాథం కళ్ళల్లో తిరగడం మొదలుపెట్టారు – వాళ్లు తనకికొత్త, తను వాళ్ళకి కొత్త- అక్కా, తమ్ముడూనూ- పిప్పరుమెంట్ల కోసం తగాదా పడుతున్నారు-నాకు నాలుగేవచ్చాయని తమ్ముడూ, నాకూ నాలుగేవున్నాయని అక్కా, అక్కతో సమానంగా పిప్పర్‌మెంట్లు పంచుకోవడానికి తమ్ముడికి యిష్టంలేదు-తగాదా పెడుతున్నాడు-అక్కకి విసుగేసింది- తమ్ముడిని ఒక్కటివేసింది-తననాలుగు పిప్పర్‌మెంట్లూ వాడి మొహాన వేసి కొట్టింది-కొట్టడమేదో కొట్టిందికాని, వాడు ఏడుపు లంకించుకునేసరికీ, వాడిని సముదాయించలేక నానా అవస్థలు పడుతున్నది. తమ్ముడి ఏడుపు తల్లివింటుందేమోనని భయం. ఎంత బతిమిలాడినా, తమ్ముడేమో వూరుకోవడంలేదు-పెద్ద సందిగ్ధావస్థలో పడింది ఆ అమ్మాయి – అప్పుడు రామనాథం అక్కడికి వెళ్ళాడు-బాబుని సముదాయించాడు-వాడికీ, వాడిఅక్కకీ కావల్సి



"రైళ్ళు టైముకి రానప్పుడు రైల్వే టైమ్ టేబుల్ పెట్టి లాభమేమిటోయ్ నా కర్థం కాదు."

"టైమ్ టేబుల్ ఉండడం వలననే కదండి రైళ్ళు ఎంత లేటుగా వస్తున్నాయో తెలుసుకో గలుగుతున్నారు.

నన్ని పిప్పరమెంట్లు కొనిపెట్టాడు—పిప్పరుమెంట్లు తింటో సంతోషంకొద్దీ వాళ్లు గంతులు వేస్తున్నారు—ఆ అమాయిక హృదయాల సంతోషంచూచి, రామనాధం హృదయం ఎగిరి గంతు వేసింది....

మనోనేత్రంతో ఆ దృశ్యాన్నిచూచి రామనాధం కళ్లు సంతోషంతో చెమ్మగిల్లాయి — చొక్కాతో కళ్లు తుడ్చుకున్నాడు రామనాధం — ఆ పిల్లలు ఆ ఉప్మా తెప్పించుకున్న పెద్దమనిషి పిల్లలు కారుగదా ? ఏమో—రామనాధం మెకానికల్‌గా హాలులోకి వస్తున్నాడు—లోపలికి వెడుతున్నాడు—ఆర్డర్లు పుచ్చుకుంటున్నాడు — కావల్సిన వస్తువులు తెచ్చిపెడుతున్నాడు—కస్టమర్లకి బిల్లులు అందిస్తున్నాడు—కాని ఎందుకోమనస్సు మనసులోలేదు — అంతమంది మనుషులలో తిరుగుతున్నప్పటికీ, తాను ఒంటరిగావున్నట్లు ఫీలయ్యాడు— ఎల్లానైనా తాను ఆ ఒంటరితనం పోగొట్టుకోవాలి—మనుషుల్ని వదిలి పిల్లల ప్రపంచంలోకి వెళ్ళిపోవాలి— ఈ మనుషులతో పోటీపడి, ఇంక తాను అదేపనిగా శ్రమపడలేడు— ఇంక ఈ ఏకాకి జీవితాన్ని తాను భరించలేడు. ఎన్నిభాధలకైనా, ఎంతకష్టానికైనా ఓర్చి, తాను ఈ హోటల్ జీవితానికి స్వస్తిచెప్పాలి—అప్పుడుకాని తనకు మనశ్శాంతి లభించదు — ఉప్మా తెప్పించుకున్న పెద్దమనిషి యింట్లో మొదట, వాళ్ళ తత్వం తెలియక కొన్ని యిబ్బందులు కలగవచ్చు—కాని ఒకమాటు వాళ్ళ తత్వం తెలిసిపోతే ఇంకతన జీవితం, సుఖమయ మవుతుంది— ఉండేయిబ్బందల్లా కొద్దిరోజులపాటే—ఆ కొద్దిరోజులు ఓపికపడితేచాలు....ఆ తర్వాత జీవితం చీకూ చింతా లేకుండా హాయిగా గడిచిపోతుంది....

రామనాధం చివరికి హోటల్ ఉద్యోగం ఆ మరసటిరోజున వదులుకొని. ఉప్మా తెప్పించుకున్న పెద్దమనిషి

యింట్లో వంటమనిషిగా కుదరడానికి నిశ్చయించుకున్నాడు——

మొదట హోటల్ యజమాని, తనని వదులుకోవడానికి యిష్టపడకపోవచ్చు— కాని తను మొండికేస్తే, అతను గత్యంతరంలేక, తన రాజీనామాను అంగీకరించక తప్పదు—మహాఅయితే, ఆ నెల జీతం కోసుకుంటాడు—పోనీ కోసుకోనీ, తనకు డబ్బంటే లక్ష్యం వుంటే కదూ తను భయపడడానికి— ఈరోజు వీలుకలుగజేసుకొని, అతనితో మాట్లాడి చూడాలి—ఎంతకీ ఒప్పుకోక పోతే, చెప్పకుండా పారిపోవాలి—

మరి రఘు విషయమో? అతని విషయం తనెందుకు ఆలోచించాలి? అతని జీవితానికి తనపూచీ ఏముంది? నలుగురికి మల్లే అతను కష్టపడలేక పోతే, ఉద్యోగానికి నీళ్లు వదులుకోవల్సి వస్తుంది—హైద్రాబాద్ కివచ్చిన కొత్తలో తను కష్టపడలేదు? ఢక్కాముక్కీలు తినలేదు? అప్పుడు తనని ఎవ్వరు ఆదుకున్నారని? ఎవరు "అయ్యోపాపం!" అన్నారని? ఎవరి దురుసుతనానికి ఫలితం, వాళ్లు అనుభవించాల్సిందే— ఎవరికష్టాలు వాళ్లు పడాల్సిందే—ఈ ఆలోచనలతో రామనాథం మనస్సు కాస్త తేలికపడింది—అయోమయ జీవితానికి, ఏదో అనిర్వచనీయమైన శాంతి లభించింది. స్తిమితంగా, తనపని తాను చకచకా చేసుకోవడం మొదలెట్టాడు—

ఇంతలోకే ఫామిలీ రూమ్సుదగ్గర ఏదో గలభా ప్రారంభమైంది—హోటల్ లోని కస్టమర్సూ, సర్వర్లూ అటుపరుగెత్తడంమొదలెట్టారు. ఎవరో,ఎవరినో కొడుతున్న చప్పుడు వినపడుతున్నది. వెంటనే రామనాథం చప్పుడుకేసి పరుగెత్తాడు — హోటల్ యజమాని రఘుని కొడుతున్నాడు — తంతున్నాడు — రఘు నోట్లోంచి రక్తం కారుతున్నది—యజమాని గూబ గుయ్యి మనేటట్లు చెంప దెబ్బ పెట్టాడట—అతను యింకా డొక్కలో తంతున్నాడు—రఘు అర్భకుడు—అతన్నులకి రఘు స్పృహతప్పి పడిపోయాడు — "వెధవని; హోటల్ లోంచి వెళ్ళగొట్టండి — వాడిసామాను అవతల పారెయ్యండి" అని అరుస్తో, బయటకి వెళ్ళిపోయాడు యజమాని— యజమాని, రఘు స్పృహతప్పినసంగతి కనిపెట్టలేదు—"తన్నులకి కిందపడ్డాడ"ని మాత్రమే అనుకొని, విసురుగా అవతలికి వెళ్ళిపోయాడు—

రామనాథం వెంటనే చన్నీళ్ళుతెచ్చి, రఘుమొహంమీద చల్లాడు. కారుతున్న రక్తాన్ని చేతి రుమాలుతో తుడిచాడు— రఘుకి స్పృహవచ్చింది — అతనిని నెమ్మదిగా నడిపించుకొనివెళ్లి, సర్వర్ల గదిలో పడుకోబెట్టాడు—ఏమిజరిగిందని

అతను రఘుని అడగలేదు — రఘు చెప్పాలేదు.


యజమాని, రఘుకి స్పృహ తప్పిందని తెలిసి, రామనాథం అతన్ని సర్వర్ల గదిలో పడుకోబెట్టాడని విని, అతన్ని వెళ్ళగొట్టమనికాని వుండనివ్వమనికానీ ఏమీ అనలేదు ఆ తర్వాత—

రఘు ఫ్యామిలీరూమ్సులో సర్వు చేస్తున్న సర్వర్‌ని తప్పించివేసి, తను సర్వు చేయడం మొదలెట్టాడనీ, సర్వు చేస్తూ, చేస్తూ, ఎవరో అమ్మాయికి, భర్త చూడకుండా కన్నుగొట్టాడనీ, భర్త ఆ విషయం ఆ అమ్మాయిద్వారా తెలుసుకొని, రఘుని చెంపదెబ్బ కొట్టాడనీ, రఘు అతనితో కలియబడ్డాడనీ, పెద్ద గల్లంతు జరిగేసరికి యజమానివచ్చి, రఘుని కుక్కని తన్నినట్టు తన్నాడని, రామనాథానికి ఆ తరువాత తెలిసింది.

యజమాని, రాత్రి తొమ్మిది గంటలకి రామనాథాన్ని పిలిపించాడు. "రఘుని హోటల్‌లో వుంచడం నాకు బొత్తిగా యిష్టం లేదు — నీ ఉద్దేశమేమిటి?" అని అడిగాడు—

రామనాథం మొదట ఏమీ మాట్లాడలేకపోయాడు—

"వాడిని వెంటనే హోటల్‌నించి పంపించి వేసెయ్యి" అని అతను తన ఉద్దేశాన్ని రెట్టించి చెప్పడంతో, రామానాథం, కొంచెం ధైర్యంచేసి, బయటపడ్డాడు—



"చేసిన నేరానికి వాడికి తగినశాస్తి లభించింది—ఇంకా వాడిని వెళ్ళగొట్టడం దేనికి ?" అని వినీ వినపడకుండా అన్నాడు.

"అది నిజమేననుకో—కాని ముందు ముందుమాత్రం వాడు సవ్యంగా ప్రవర్తిస్తాడని ఏమి నమ్మకం ?''

"కస్టమర్సుతో వాడికి ఏవిధమైన సంబంధం లేకుండాచేస్తే?" అని సూచించాడు.

"అది ఎల్లా సాధ్య పడుతుంది ?''

"కిచన్‌లోవుంచితే. ఏ వి ధ మైన సంబంధం వుండదు."

"వాడిని ఎక్కడవుంచితే బాగుంటుందో, నీవే ఆలోచించి, నాకు చెప్పు—కాని ముందుమాత్రం యిల్లాంటి గల్లంతు జరగకండా వుండేటట్లుచూచే పూచీ కేవలం నీపైన వుంటుంది".

రామనాధం యజమాని దగ్గరినుంచి వచ్చేశాడు — ఆ గండం గడిచిపోయినందుకు, వెలుపలికివచ్చి ముప్ఫైమూడు కోట్ల దేవతలకి మొక్కుకున్నాడు—

ఆ రాత్రి ఎందుకో రామనాధానికి అన్నం సహించలేదు— రఘుమాత్రం చారూ, అన్నంతో భోజనం పూర్తి చేశాడు. ఆరుబయట యిద్దరూ విడివిడిగా పక్కలేసుకుని పడుకున్నారు—రామనాధానికి నిద్రపట్టలేదు—

వళ్ళంతా నొప్పులుగా వుండడం వల్ల, రఘుకికూడా నిద్రపట్టక పక్కలో మూల్గుతూ దొర్లుతున్నాడు.

"వళ్ళంతా చాలా నొప్పులుగా వుందా?'' అని అడిగాడు రామనాధం, రఘు ఆయాసంచూచి భరించలేక—

"ఊఁ" అనిమాత్రం మూలిగాడు రఘు జవాబుగా—

కొంతకాలం మౌనంగా గడిచింది.

రఘు, రామనాధంకేసి తిరుగుతూ, "డబ్బుఏమైనా వుందా'' అని అడిగాడు అతన్ని.

"ఎందుకు" అన్నాడు రామనాధం.

"ఏమైనా తాగుతే వళ్లనొప్పులు తగ్గుతుందేమోనని ?" రామనాధం కాదనలేకపోయాడు—ఇద్దరూ బారుకి కలిసి వెళ్లారు—

తిరిగి లంపటంలో చిక్కుకున్నానా?" అని అనుకున్నాడు రామనాధం. బారుకు వెడుతో దారిలో—

మరుసటిరోజున రామనాధం హోటల్ ఉద్యోగం వదులుకోనూలేదూ, వంటపనికి కుదరనూలేదూ—